TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 60 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ మంగళవారం.23.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## జాతీయ రహదారుల నిర్మాణంపై జాప్యం వద్దు



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి భూ సేకరణ, పరిహారం పంపిణీలో జాప్యం చేయకుండా, నిర్దేశిత సమయంలోనే పూర్తిచేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ), జాతీయ రహదారుల విభాగం (ఎన్‌హెచ్), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ రహదారుల కు నెంబర్ల కేటాయింపు విషయంలో సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా, ఆ తర్వాత ప్రక్రియలో ఆలస్యంపై ఆరా తీశారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన ప్రతి సందేహాన్ని నివృత్తి చేస్తున్నా, మళ్లీ కొత్త సమస్యలు ఎందుకు లేవనెత్తుతున్నారంటూ ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను సీఎం ప్రశ్నించారు.

త్రిబుల్ ఆర్‌ను నార్త్, సౌత్ ప్రాజెక్టులుగా చూడొద్దనీ, ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేలా సహకరించాలని కోరారు. దానికి ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు సుముఖత వ్యక్తం చేశారు. ఆర్‌ఆర్‌ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోదముద్ర వేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో భాగంగా భారత్ ఫ్యూచర్ సిటీ–అమరావతి–మచిలీపట్నం 12 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులివ్వాలనీ, తాము అక్కడ డ్రైపోర్ట్, లాజిస్టిక్, ఇండిస్ట్రియల్ పార్కులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య 70 కిలోమీటర్ల దూరం తగ్గడంతో పాటు, సరుకు రవాణా సులభతరం అవుతుందన్నారు. గ్రీన్‌ఫీల్డ్ హైవేకు సమాంతరంగా రైలు మార్గం అడుగుతున్నామనీ, బెంగుళూర్–శంషాబాద్ ఎయిర్‌పోర్ట్–అమరావతి మధ్య రైలు మార్గం అవసరమనీ, వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు అనువుగా ఉంటుందనీ, లాభసాటి మార్గమని సీఎం వివరించారు.

హైదరాబాద్–శ్రీశైలం మార్గంలో రావిర్యాల– మన్ననూర్ ఎలివేటెడ్ కారిడార్‌కు ఎన్‌హెచ్‌ఏఐ వెంటనే అనుమతులివ్వాలని కోరారు. శ్రీశైలం దేవస్థానం, శ్రీశైలం రిజర్వాయర్, టైగర్ ఫారెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారని తెలిపారు. హైదరాబాద్–మన్నెగూడ రహదారిలో మర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని సీఎస్‌ను ఆదేశించారు. హైదరాబాద్–మంచిర్యాల–నాగ్‌పూర్ నూతన రహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలను అంగీకరించాలని చెప్పారు. మంచిర్యాల–వరంగల్–ఖమ్మం–విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్–163జి), ఆర్మూర్–జగిత్యాల–మంచిర్యాల (ఎన్‌హెచ్–63), జగిత్యాల–కరీంనగర్ (ఎన్‌హెచ్–563), మహబూబ్‌నగర్–మరికల్–దియోసు గూర్ (ఎన్‌హెచ్–167) రహదారులకు సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

జిల్లాల్లోని కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్‌ను ఆదేశించారు. పరిహారం పంపిణీలో ఆలస్యంపై సీఎం ప్రశ్నించగా సీఏఎల్ఏ(కాలా) నుంచి నిధుల విడుదలలో జాప్యం ఉందని కలెక్టర్లు వివరించారు. ఈ విషయమై ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు స్పందిస్తూ జాబితాలు అప్‌లోడ్ అయిన వెంటనే నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకల్లా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో అలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై వేటు వేస్తామని హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ పెడుతున్న కొర్రీలపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2002 నుంచి 2022 వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అటవీ, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించారనీ, అందుకే ప్రస్తుతం అనుమతులు ఇవ్వడం లేదని ఫారెస్ట్ సౌత్ రీజియన్ ఐజీ త్రినాథ్ కుమార్ తెలిపారు.దానిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఉల్లంఘనలకు సంబంధించిన వివరాలు సమర్పించాలని సీఎస్‌ను ఆదేశించారు. అటవీ భూములకు ప్రత్యామ్నాయ భూములు కేటాయిస్తామన్నారు. దీనిపై జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌లతో తానే స్వయంగా భేటీ అవుతానని తెలిపారు.

## అగ్రసేన్ మహరాజ్‌కు సీఎం రేవంత్ నివాళి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అగ్రసేన్ మహారాజ్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. సోమవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెం.12 లో గల ఆయన విగ్రహానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మేడారానికి సీఎం రేవంత్ జాతర ఏర్పాట్లపై క్షేత్ర స్థాయిలో సమీక్ష

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం మేడారంలో పర్యటించనున్నారు. త్వరలో జరగనున్న సమ్మక్క సారాలమ్మ జాతర ఏర్పాట్ల ప్రణాళిక, ప్రతిపాదనలను పరిశీలించనున్నారు. అనంతరం పూజారులు, ఆదివాసీ పెద్దలు, మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రముఖులతో జాతర నిర్వహణ, కొత్త నిర్మాణాలపై సీఎం క్షేత్ర స్థాయి లో సమీక్ష నిర్వహించనున్నారు. జాతరకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేయనున్నారు.

## జీఎస్టీ నష్టాన్నికేంద్రమే భరించాలి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: జీఎస్టీ శ్లాబు రేట్ల కుదింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.7వేల కోట్ల ఆదాయా న్ని కోల్పోతుందనీ, దాన్ని కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయాలని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కోరారు. కేంద్రం ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదనీ, వచ్చే ఐదేండ్ల వరకు కేంద్రం వయబిలిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటన కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సింగరేణి కార్మికులకు లాభాల వాటాలో 34 శాతాన్ని బోనస్‌గా ప్రకటిం చారు. దీనికోసం రూ.819 కోట్లు కేటాయిం చామని వివరిం చారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో సంస్థ మొత్తం నికర లాభాలు రూ. 6,394 కోట్లు కాగా, దానిలో కొత్త ప్రాజెక్టుల కోసం 4,034 కోట్లు కేటాయించామని చెప్పారు. మిగిలిన రూ.2,360 కోట్లు నికర లాభాల్లో 34 శాతం సొమ్మును (రూ.819 కోట్లు) లాభాల వాటా బోనస్‌గా చెల్లిస్తున్నామని చెప్పారు. సంస్థలోని 41 వేల మంది పర్మినెంట్ కార్మికులకు సగటున ఒక్కొక్కరికి రూ. 1,95,610 లక్షలు బోనస్‌గా వస్తుం దనీ, గతేడాదితో పోలిస్తే రూ.8,289 అధికంగా బోనస్ చెల్లిస్తున్నామన్నారు. అలాగే సంస్థలోని 30 వేలమంది కాంట్రాక్ట్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5,500 చొప్పున బోనస్ ఇస్తామన్నారు. గత ఏడాది వీరికి రూ.5వేలు చొప్పున బోనస్ చెల్లించామని తెలిపారు. తెలంగాణలో గనులన్నీ సింగరేణికే దక్కేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సత్తుపల్లి, కోయగూడెం ఓపెన్ కాస్ట్ బ్లాకులను వేలంపాటలో ప్రయివేటు వ్యక్తులు




పొందారనీ,ఇది సింగరేణికి తీవ్ర నష్టాన్ని తెచ్చిపెట్టిందని చెప్పారు. వీటిని కూడా సింగరేణికి కేటాయించాలని కార్మికులు కోరారనీ, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆ ప్రయత్నం చేస్తామన్నారు. ప్రయివేటు సంస్థలతో ధీటుగా సింగరేణి సంస్థ అభివృద్ధి చెందాలనీ,దానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామనిఅన్నారు.ఓపెన్ మార్కెట్లో ఇతరుల కంటే తక్కువ ధరకు బొగ్గు అమ్మే స్థాయికి సంస్థఎదగాలనిఆకాంక్షించారు.కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించేబొగ్గు బ్లాకుల వేలంపాటలో పాల్గొని కొత్త బ్లాకులు సాధించాలని సింగరేణికి దిశానిర్దేశం చేశారు. కీలక ఖనిజాన్వేషణ రంగంలో సంస్థ ముందడుగు వేసిందని అభినందించారు

## పామాయిల్ కర్మాగారంతో రైతుల జీవితాల్లో గుణాత్మకమైన మార్పు

నంగునూరు : అమృత్ తెలంగాణ: వేలాదిమంది రైతుల జీవితంలో ఆయిల్ పామ్ కర్మాగారం గుణాత్మకమైన మార్పు తీసుకువచ్చి, దశ దిశను మారుస్తోందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామంలో నూతనంగా నిర్మించిన పామాయిల్ కర్మాగారం ట్రయల్ రన్ విజయవంతమైన నేపథ్యంలో సోమవారం కర్మాగారాన్ని ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్, ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, ఎర్రోళ్ల శ్రీనివాస్ ఇతర బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి హరీశ్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పామ్ ఆయిల్ కర్మాగారం కల సాకారం కావడం గొప్ప విజయమన్నారు. అందరి దృష్టిలో ఇది కర్మాగారం అయితే ఈ ప్రాంత రైతుల దృష్టిలో ఇది ఒక భావోద్వేగమని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల వల్ల తెలంగాణలో సాగు నీటికి ఇబ్బందులు తొలగిపోయాయన్నారు.

సిద్దిపేటకు పామాయిల్ పంట తీసుకొద్దామని ప్రయత్నం చేసిన తొలినాళ్లలో ఇక్కడ ఆయిల్ పామ్ సాగు సాధ్యం కాదన్నారని, గాలిలో తేమ శాతం తక్కువగా ఉండటమే కారణమని చెప్పారని తెలిపారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్ రీసెర్చ్(ఐఐఓఆర్) వారు చెబితే తప్ప ఇక్కడ పామాయిల్ సాగు చేయలేమని అధికారులు చెప్పారన్నారు. కానీ కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టుల వల్ల పామాయిల్ పంట సాగుకు అనుకూలంగా మారిందని తెలిపారు. 2019లో అనంతగిరి, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌తోపాటు చెరువులు, చెక్ డ్యాంల్లో నీళ్లు నింపినట్టు తెలిపారు. ఐఐఓఆర్ 2021లో పరిశోధన చేసి గాలిలో తేమ శాతం పెరిగిందని ఇక్కడ పామాయిల్ సాగు చేసుకోవచ్చని ప్రకటించిందన్నారు. ఆయిల్ పామ్ సాగు లాభసాటిగా మారి రైతుకు ప్రతినెల జీతం పడ్డట్టు ఆదాయం వస్తున్నదని చెప్పారు. చుట్టుపక్కల ఐదు జిల్లాల రైతులకు ఈ కర్మాగారం వరప్రదాయిని



కాబోతున్నదన్నారు.

విత్తనం నాటింది బీఆర్ఎస్.. ఫలాలు తింటున్నది కాంగ్రెస్..

సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేటలో పామ్ ఆయిల్ తోటలతో విత్తనం నాటడంతో పాటు కర్మాగారానికి పునాది వేసింది బీఆర్ఎస్ అయితే.. ఫలాలు తినడానికి మాత్రం కాంగ్రెస్ వాళ్లు బయలుదేరారని హరీశ్‌రావు అన్నారు. ఈ కర్మాగారం రావడం వెనుక కష్టం ఎవరిది? తంటాలు పడింది ఎవరనేది ప్రజలకు తెలుసునన్నారు. తాము పడ్డ కష్టానికి ఫలితం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీ నిర్మాణంలో ఏమాత్రం కష్టపడని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం రిబ్బను కత్తిరించడానికి కత్తెర జేబులో పెట్టుకొని బయలుదేరాడని అన్నారు. పామాయిల్ తోటల్లో కోకో పంటల సాగు వైపు అడుగులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్, జనగాం నియోజకవర్గం మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.






# జిల్లాలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.








గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి: సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బతుకమ్మ పండుగ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవరాత్రుల్లో ప్రతి రోజు బతుకమ్మ వేడుకలు వైభవంగా జరగాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమ తమ కార్యాలయాల్లో సంప్రదాయబద్ధంగా బతుకమ్మ పండుగ జరపాలని, సద్దుల బతుకమ్మ రోజున ఊరేగింపులో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు. విద్యార్థులలో రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన పెంచేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేయాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బతుకమ్మ సంబరాలు ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చెరువుల వద్ద బతుకమ్మ నిమజ్జనం ప్రాంతాల్లో లైటింగ్, పారిశుద్ధ్యం, భద్రతా చర్యలు మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో సద్దుల బతుకమ్మను నిర్వహించేందుకు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'పోషణ మాసం'కు సంబంధించిన గోడ ప్రతిని అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, డీఆర్డీవో విజయలక్ష్మి, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిపిఓ శ్రీనివాస్, డీఈఓ భోజన్న, డి పి ఆర్ ఓ విష్ణువర్ధన్, ఉద్యాన వన శాఖ అధికారి రమణ, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, డి ఈ హరిభువన్, సిడిపిఓ సరిత, అధికారులు పాల్గొన్నారు

# జాతీయ రహదారుల నిర్మాణాలు రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : సోమవారం హైదరాబాద్ నుండి మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావులతో కలిసి ముఖ్యమంత్రి, జాతీయ రహదారుల నిర్మాణ పనులు, భూసేకరణ సమస్యలు, పెండింగ్ మ్యుటేషన్, ఫారెస్ట్ క్లియరెన్స్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, నేషనల్ హైవేస్, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్మాణాలతో రవాణా సౌకర్యాల అభివృద్ధితో పాటు వాణిజ్య, పారిశ్రామిక రంగాలు పురోగమిస్తాయని తెలిపారు. రహదారుల నిర్మాణాలు జరుగుతున్న జిల్లాల్లో భూసేకరణ, మ్యుటేషన్, అటవీ అనుమతుల ప్రక్రియలను వెంటనే పూర్తి చేసి, నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పూర్తయిన రహదారులతో పాటు, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ, పరిహారం చెల్లింపులు తదితర అంశాలను వేగవంతం చేయాలన్నారు. ఎటువంటి కారణాలతోనూ రోడ్ల నిర్మాణంలో ఆటంకాలు తలెత్తకూడదని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లాల వారీగా భూసేకరణ స్థితిగతులను ముఖ్యమంత్రి చర్చించారు. భూసేకరణ సమస్యలు, న్యాయపరమైన ఇబ్బందులు, పరిహారం చెల్లింపులు, రికార్డుల అప్‌డేషన్ వంటి అంశాలపై కలెక్టర్లు వివరాలు సమర్పించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన బోథ్ అమ్మాయి మెరుగు రుచితను సన్మానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే ఇంచార్జి



నూతనంగా ఎంబిబిఎస్ సీటు వచ్చిన వారిని సన్మానిస్తున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బోథ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేరుగు దాస్ కూతురు మేరుగు రుచితకు సిద్దిపేట మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు కన్వీనర్ కోటలో వచ్చిన సందర్భంగా బోథ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఇట్టి కార్యక్రమంలో AMC చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుర్మే మహేందర్, మేరుగు భోజన్న, బారే నాగేందర్, మొహ్మద్, అసిఫ్, కొండ స్వామి పాల్గొన్నారు

## అదిలాబాద్ గ్రామీణం ఎంపీడీవో కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు ప్రారంభం




స్వయం సహాయక సంఘాలతో బతుకమ్మకు బొట్టు పెడుతున్న ఎంపీడీవో స్వప్న శిలా దృశ్యం

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : అదిలాబాద్ గ్రామీణ ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం బతుకమ్మ వేడుకలను ఇన్చార్జి ఎంపీడీవో సప్న శీల కార్యాలయ మహిళా సిబ్బంది, స్వయం సహాయక సంఘ సభ్యులతో కలిసి ప్రారంభించారు. కార్యాలయ ఆవరణలో బతుకమ్మ గద్యాలను ఏర్పాటు చేసి అందమైన ముగ్గులతో అలంకరించారు. అనంతరం పూజలు చేశారు

# ఘనంగా దేవి శరన్నవరాత్రోత్సవాలు..

భువనగిరి : అమృత్ తెలంగాణ: దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నారు. భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడ, నల్గొండ చౌరస్తా, హైదరాబాద్ చౌరస్తా, మీనా నగర్, రైల్వే స్టేషన్ సాయిబాబా గుడి వద్ద అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రత్యేక పూజలు

భువనగిరి పట్టణంలో ఏర్పాటు చేసిన అమ్మవారి ప్రతిష్టాపన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, గూడూరు నారాయణ రెడ్డి, మాయా దశరథ, జగన్మోహన్ రెడ్డి, షవర్ కార్డ్



దుర్గామాత నిర్వాహకులు రత్నాపురం శ్రీశైలం, కామెడీ భరత్ రెడ్డి, కార్తీక్ పాల్గొన్నారు.

## నిర్మల్ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుండి భారీ నిధులు కేటాయించబడ్డాయని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : నిర్మల్ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నుండి భారీ నిధులు కేటాయించబడ్డాయని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. పట్టణ అభివృద్ధి పనులకు రూ.15 కోట్లు, మురుగునీటి శుద్ధి కేంద్రాల (%ూా% ప్లాంట్లు) ఏర్పాటుకు రూ.42 కోట్లు మంజూరయ్యాయని ఆయన సోమవారం ప్రకటించారు. పట్టణంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, పలు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ నిధులను వినియోగించనున్నట్లు వెల్లడించారు. దసరా ఉత్సవాల అనంతరం అభివృద్ధి పనులు వేగంగా ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణ ప్రజలకు మెరుగైన వసతులు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# ప్రజావాణి లో 82 దరఖాస్తులు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జిదారులు వారి సమస్యల పరిష్కారానికి అదనపు కలెక్టర్ శ్యామలాదేవి కి అర్జీలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయా వివిధ శాఖలకు సంబంధించిన అర్జీలను అధికారులకు అందిస్తూ తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా 82 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ గ్రీవెన్స్ లో ఆయా శాఖల జిల్లా అధికారులు, రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అదిలాబాద్ జిల్లా - స్వస్థ నారి స్వసక్త పరివార అభియాన్ (SNSPA) తేదీ: 23/09/2025, మంగళవారం ప్రత్యేక నిపుణుల వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : అదిలాబాద్ జిల్లాలో రేపు 23 సెప్టెంబర్ 2025 నాడు SNSPA కార్యక్రమంలిలో భాగంగా ప్రజల కోసం లిప్రత్యేక నిపుణుల వైద్య శిబిరాలు నిర్వహించబడుతున్నాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమాలు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్ ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆయా మండలాల్లో నిర్వహిస్తున్న శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు.

నిపుణుల సేవలు అందుబాటులో ఉన్న కేంద్రాలు:

1. UPHC శాంతినగర్ - కంటి నిపుణులు
2. PHC గుడిహత్నూర్ – చెవి, ముక్కు, గొంతు (ENT) నిపుణులు
3. PHC ఇచోడా – స్త్రీ రోగ నిపుణులు, జనరల్ ఫిజీషియన్, ENT
4. PHC సోనాలా – దంత వైద్య నిపుణులు
5. PHC నేరడిగొండ – చర్మ వ్యాధి నిపుణులు , చిన్నపిల్లల వైద్య నిపుణులు
6. PHC ఝూరీ – జనరల్ ఫిజీషియన్
7. PHC సయ్యద్‌పూర్ – స్త్రీ వైద్య నిపుణురాలు
8. PHC గడిగూడ – జనరల్ సర్జన్, కంటి నిపుణులు
9. PHC అంకోలి – జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, చర్మ వ్యాధులు, ENT



ప్రత్యేక విజ్ఞప్తి:

స్త్రీల ఆరోగ్య సమస్యలు, చిన్నపిల్లల సమస్యలు, కంటి, చర్మ, పళ్ల సమస్యలు, చెవి-ముక్కు-గొంతు వ్యాధులు, నడుము, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఈ శిబిరాలను తప్పక ఉపయోగించుకోగలరని పేర్కొన్నారు .

# సోమవారం ఈ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు.



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ జిల్లా కేంద్రం లోని కైలాస్ నగర్ ఆర్డీవో క్వార్టర్స్ మావల తహసిల్దార్ కార్యాలయానికి కేటాయించిన సందర్భంగా సోమవారం ఈ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, తహసీల్దార్ వేణుగోపాల్ , రెవెన్యు సిబ్బంది తదితరులు ఉన్నారు

## గ్రామస్తులు అడిగిన వెంటనే 5 హై లైట్స్ అందించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్

## ఆడే గజేందర్ ధన్యవాదాలు పొచ్చెర గ్రామస్తులు

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామస్తులు ప్రతి సంవత్సరం దేవి నవరాత్రులను అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు అందరూ కలిసి నిర్వహిస్తారు .... నిర్వహణ దగ్గర రాత్రిపూట చీకటిగా ఉందని లైట్స్ అవసరం ఉన్నాయి అన్ని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ దృష్టికి తీసుకెళ్లిన గ్రామస్తులు... అడిగిన వెంటనే 5 లైట్స్ ఇప్పించిన ఆడే గజేందర్ గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు మరియు నవరాత్రులకు మా గ్రామానికి రావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్ నవీన్ రెడ్డి, యం గంగా రెడ్డి, జి మనోహర్ రెడ్డి, ప్రవీణ్, యం ఆశన్న, రాజేశ్వర్,



ఏ రాజేశ్వర్ రెడ్డి, సి నరేష్ రెడ్డి, కే గంగారెడ్డి, యం దశరథ్, నారాయణ, బి ప్రమోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఖాన్స్ ఫ్యాషన్స్ షో రూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



బోరంచు శ్రీకాంత్ రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సినిమా రోడ్ లో మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్ కుమారుడు అనాస్ ఖాన్ ఏర్పాటుచేయబడిన ఖాన్స్ ఫ్యాషన్స్ షో రూమ్ ప్రారంభోత్సవంలో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా షాప్ నిర్వాహకులు శ్రీకాంత్ రెడ్డి శాలువాతో సన్మానించగా, వ్యాపారంలో వినియోగదారుల నమ్మకాన్ని చూరగొని మరింతగా రాణించాలని ఆకాంక్షించడం జరిగింది. అనంతరం పట్టణంలోని భుక్తాపూర్ లో ఏర్పాటుచేసిన ఉదాడి రమేష్, ఉదాడి సురేష్ గార్లు నూతనంగా ఏర్పాటుచేసిన లారెల్స్ ఫ్యాబ్రిక్స్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొని షాప్ నిర్వాహకులకు అభినందనలు తెలపడం జరిగింది.

# క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ మధ్యప్రదేశ్ నుంచి నేపాల్ వెళ్తున్న 150 మంది ప్రయాణికుల వాహనం బోల్తా దగ్గరుండి అంబులెన్స్ ను పిలిపించి బోథ్ ఏరియా ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే మధ్యప్రదేశ్ నుంచి నేపాల్ కి 150 మంది ప్రయాణికులతో వెళ్తున్న వాహనం బోథ్ మండలంలోని సాకేర గ్రామం వద్ద బోల్తా పడగా అటుగా వెళ్తున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తక్షణమే అంబులెన్స్ ను పిలిపించి దగ్గరుండి క్షతగాత్రులను బోథ్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి డాక్టర్లకు చారవాణిలో మాట్లాడి క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు

# వెంకటేశ్వరస్వామి అలయానికి సింహ వాహనం అందజేత



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 22 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో అతి పురాతన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో విజయదశమి బ్రహ్మోత్సవాలకు స్వామివారి సేవ ఊరేగింపుకు ఉపయోగించే వాహనాల్లో భాగంగా ఒకటైన సింహ వాహనాన్ని మాజీ దేవాలయ కమిటీ అధ్యక్షుడు పట్నం నర్సయ్య కుమారుడు పట్నం నరేష్ - అనుజా దంపతులు సోమవారం సింహవాహాన్ని వెంకటేశ్వర స్వామి ఆలయానికి అందజేశారు. అర్చకులు మంత్ర రాజం శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయ కమిటీ అధ్యక్షుడు పట్నం నర్సయ్య, మాలెపు రమేష్ ,కారం ఇద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయాలి.

ప్రతి ఒక సమస్య పట్ల బాధ్యతయుతంగా వ్యవహరించాలి.
సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో
ప్రజా ఫిర్యాదుల రోజు నిర్వహణ
43 ఫిర్యాదులు స్వీకరణ వెంటనే పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా సూచనలు.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల రోజున జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి ప్రజలు జిల్లా ఎస్పీ నేరుగా కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్న జిల్లా ఎస్పీ సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి బాధితుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రతి ఒక్క సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఆదేశాలు ఇచ్చారు. పోలీసు ముఖ్య కార్యాలయంలో దాదాపు 43 మంది ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవించుకున్నారు. సమస్యలను విన్నవించుకున్న వారిలో భూ సమస్యలు, ఫోర్జరీ సమస్యలు, అన్నదమ్ముల కుటుంబ తగాదాలు, వివిధ కేసుల కు సంబంధించిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ గారికి ప్రజలు నేరుగా తెలియజేశారు. సుదూర ప్రాంతాల ప్రజలు జిల్లా ఎస్పీ సమాచారం అందించాలన్న సమస్యలను విన్నవించాలన్న మెసేజ్ యువర్ ఎస్పీ అనే కార్యక్రమం ద్వారా ప్రారంభించబడిన 8712659973 నెంబర్ కు వాట్సప్ ద్వారా సమాచారం కానీ ఫిర్యాదులను కానీ తెలియజేయవచని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత, సిబ్బంది వామన్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యవర్తిత్వం ఒక మంచి ఆలోచన.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 22: కోర్టుల్లో మధ్యవర్తిత్వ కేంద్రాలు ఏర్పాటు చేయడం ఒక మంచి ఆలోచన అని మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ రానవేణి సుజాత అన్నారు. స్థానిక మెట్ పల్లి కోర్టులో ఏర్పాటు కానున్న మీడియాషన్ సెంటర్ కోసం ఇటీవల శిక్షణ పూర్తిచేసుకున్న న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్,బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, పసునూరి శ్రీనివాస్ లకు ఈ సందర్భంగా శాలువా కప్పి సన్మానం చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ,రోజు రోజుకి కోర్టుల్లో పెరుగుతున్న పెండింగ్ కేసుల్ని పరిష్కరించడానికి మధ్యవర్తిత్వ కేంద్రాలు సత్ఫలితాలు ఇస్తాయని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో నాయకులు డా.ఆర్. సత్యనారాయణ,అంగడి పురుషోత్తం,పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ను పరామర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 22: మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ సొంత సోదరుడు కూన గంగాధర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను సోమవారం వారి నివాసంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పరామర్శించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కిసాన్ సేల్ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి,మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా..టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి,మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్,శంకర్,కోరే రాజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి..

ముధోల్ అమృత్ తెలంగాణ: లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాండ్లి గ్రామంలో బీరప్ప ఆలయ శిఖర ధ్వంసానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని గ్రామ అభివృద్ధి కమిటీ, ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన ముధోల్ లోని తహసిల్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీ లత కు వినతిపత్రన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. దుండగులను తక్షణమే పట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు విట్టల్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రోళ్ల రమేష్, బిజేపి మండల అధ్యక్షుడు కోరి పోతన్న, మాజీ ఎంపీటీసీలు పోతన్న యాదవ్, దేవోజీ భూమేష్, మాజీ సర్పంచ్ అనిల్, సభ్యులు ధర్మపురి సుదర్శన్, గుంజలోళ్ళ నారాయణ, మైత్రి సాయినాథ్, తాటేవర్ రమేష్, గడ్డం సుభాష్, జీవన్, మోహన్ యాదవ్, బతిన్నోళ్ల సాయి, విట్టల్, శంకర్, లవన్, శంకర్, భోజన్న, తదితరులు, ఉన్నారు.

# జిల్లా ప్రజలకు దుర్గా మరియు శారద దేవి నవరాత్రి ఉత్సవ శుభాకాంక్షలు.

దుర్గా నవరాత్రి ఉత్సవాలలో డీజేలకు అనుమతులు లేవు.
రాత్రి సమయాలలో షీ టీం స్పెషల్ ఆపరేషన్ నిర్వహణ.
మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, మహిళా సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు.
మహిళలు అత్యవసర సమయాలలో డయల్ 100 ను సంప్రదించాలి.
నిమర్జన ఉత్సవాలను సరైన సమయంలో పూర్తి చేయాలి.
జిల్లా వ్యాప్తంగా గణపతి నిమజ్జన ఉత్సవాలలో దాదాపు 15 డీజేలు స్వాధీనం, నిర్వాహకులపై కేసులు నమోదు.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : ఈరోజు నుండి జిల్లావ్యాప్తంగా దుర్గా మరియు శారదా దేవిల శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ జిల్లా శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యంగా దుర్గా నవరాత్రి ఉత్సవాలలో మరియు నిమర్జనం ఉత్సవాలలో డీజే లకు అనుమతులు లేవని సుప్రీంకోర్టు నియమ నిబంధనలను లోబడి సౌండ్ బాక్సును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో నిబంధనలు ఉల్లంఘించిన జిల్లా వ్యాప్తంగా 15 మంది డీజే యజమానులపై కేసుల నమోదు చేసి డీజేలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. రాత్రి సమయాలలో మహిళలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో శారదా దేవి మండప కమిటీల వద్ద ప్రత్యేకంగా మహిళా సిబ్బందిచే మరియు షీ టీం బృందాలచే నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఈవిటీజింగ్ కు, ఆకతాయిలు వేధింపులకు, వికృతి చేష్టలకు ఎలాంటి ఆస్కారం లేకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళలు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 ద్వారా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించి సహాయాన్ని పొందవచ్చును సూచించారు. రాత్రి సమయాలలో యువత అనవసరంగా తిరగడం మానివేయాలని సూచించారు. మహిళలు ఎక్కువగా ఉండే ప్రదేశాలలో యువత, తెలియని వారు వారిని వీడియోలు తీయడం, వికృత శాష్టాలు చేయడం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా మండపాలలో యువత రాత్రి సమయాలలో నిద్రించే విధంగా సరైన ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. వీలైనంతవరకు మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలన్నారు. మహిళలు చైన్ స్నాచింగ్ పట్ల అప్రమత్తతో వ్యవహరించాలని సూచించారు, పోలీసు యంత్రాంగం పెట్రోలింగ్ గస్తీ నిర్వహిస్తూ పర్యవేక్షిస్తుందని తెలిపారు. దుర్గా నవరాత్రి ఉత్సవాలలో పట్టణంలో ప్రత్యేకంగా క్లస్టర్ మరియు సెక్టార్ స్థాయి గా విభజించి బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల నందు పికెట్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు .దసరా పండగకి సొంత ఊర్లకు వెళ్లేవారు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని, విలువైన సామాగ్రిని వస్తువులను ఇంట్లో ఉంచకుండా చూడాలని తెలిపారు. ముఖ్యంగా నిమర్జనం ఉత్సవాలను నిర్ణీత సమయంలో పూర్తిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మండప కమిటీ సభ్యులు మరియు హిందు ఉత్సవ సమితి సభ్యులు పర్యవేక్షించాలని సూచించారు.

# ఎడ్లబండి పై వాగు దాటుతుండగా ఒక వృద్ధ మహిళ, ఒక గేదె, ఎద్దు నీటి ప్రవాహం లో కొట్టుకుపోయి మృతి

ఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తక్షణ సహాయక చర్యలకు ఆదేశాలు
వర్షంలో వాగులు, వంకలు దాటరాదని ప్రజలకు హెచ్చరిక చేసిన ఎస్పీ డా. జానకి షర్మిల





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : భైంసా రూరల్ పరిధిలోని మాటేగాం గ్రామానికి చెందిన సురేష్, భిజ్జూర్ గ్రామానికి చెందిన తన యజమాని నగేష్ రెడ్డి సూచనల మేరకు వ్యవసాయ పనుల నిమిత్తం ఎడ్లబండి, బర్రెతో పొలాలకు వెళ్తున్నాడు. ఈ సందర్భంగా మార్గమధ్యంలో గంటోళ్ళ లక్ష్మీ భాయి (65) అనే వృద్ధ మహిళ, "నేను కూడా అదే వైపు వెళుతున్నాను" అని ఎడ్లబండిపై ఎక్కి ప్రయాణించింది. భిజ్జూర్ నుండి బాబూల్‌గాం వెళ్ళే మార్గంలో వాగు దాటుతున్న సమయంలో ఎడ్లబండి మరియు బర్రె నీటిలో ప్రమాదవశాత్తు కొట్టుకుపోయి మృత్యువాత పడ్డాయి. అదే సమయంలో ఎడ్లబండిలో ఉన్న వృద్ధ మహిళ లక్ష్మీ భాయి కూడా ప్రవాహంలో కొట్టుకుపోయి మరణించగా, సురేష్ మరియు ఒక ఎద్దు బయటపడ్డాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, స్వయంగా వాగు ప్రాంతాన్ని సందర్శించి, సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ వర్షాల కారణంగా అనవసరంగా ఎవరు కూడా బయటకు రావొద్దని, వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయరాదని, ముఖ్యంగా వ్యవసాయ రైతులు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ఘటన సందర్శనలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఇన్స్పెక్టర్ నైలు, సమ్మయ్య,ఎస్ఐ, సిబ్బంది ఉన్నారు.

# గోదూరు లో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



మొదటిరోజు బాల త్రిపుర సుందరిగా అమ్మవారి దర్శనం

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 22 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాలలో దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి, గోదూరు గ్రామంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి 20 సంవత్సరాల క్రితం గూడూరు గణేష్, తేలకంటే గంగాధర్, వెలమల శ్రీనివాస్, చెట్ల జోగేశ్వర్ గౌడ్ తాటికొండ పవన్, ఐదుగురితో ప్రారంభమై నేడు 52 మంది స్వాములతో గోదురు గ్రామ ప్రజల సహకారంతో,

అంగరంగవైభవంగా శరన్నవరాత్రులు జరుపుకుంటున్నారు అమ్మవారిని గ్రామాలలో ఎదుర్కొని ఆగమన యాత్ర నిర్వహించారు అనంతరం కళావేదిక వద్ద అమ్మవారిని ప్రత్యేక మండపంలో కొలువుదిర్చి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి 52 మంది స్వాములు భవాని దీక్ష చేపట్టారు అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య అమ్మవారికి పంచామృత అభిషేకాలు అష్టోత్తర పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు మొదటి రోజు అమ్మవారు బాలత్రిపుర సుందరిగా భక్తులకు దర్శనం ఇచ్చారు మొదటి రోజు నవరాత్రులలో భవానీ దీక్షపరులు మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ పూర్తి చేయాలి: సీఎం రేవంత్ రెడ్డి



భువనగిరి : అమృత్ తెలంగాణ: రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సోమవారం డా. బిఆర్ అంబేడ్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ముఖ్యమంత్రి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు. టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులు ఆలస్యమవకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా అటవీ అధికారి పద్మజ, భువనగిరి, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణా రెడ్డి, శేఖర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణికి ఫిర్యాదుల వెలువ..



భువనగిరి : అమృత్ తెలంగాణ: భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో గల మల్లికార్జున పార్ బాయిల్డ్ రైస్ మిల్ వాటర్ వలన కలుషితం జరుగుతుందని రైస్ మిల్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వినతిపత్రంలో పేర్కొన్నారు. అడ్డగూడూరు మండలంలోని డి రేపాక గ్రామంలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమపై ప్రజాభిప్రాయం సేకరణ జరపాలని గ్రామస్తులు కోరారు. మోటకొండూరు మండలం నాంచారి పేట గ్రామంలో కంట మహేశ్వర స్వామి కూడా ఆలయాన్ని ప్రహరి గోడ నిర్మాణాన్ని అనుకుంటున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గౌడ కులస్తులు కోరారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 75 అర్జీలను, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 50,జిల్లాపంచాయతీ 6 మున్సిపాలిటీ 4,శిశు సంక్షేమ 3,జిల్లా గ్రామీణ అభివృద్ధి 3,పోలీస్ 2, లీడ్ బ్యాంక్ 2, విద్యుత్, మదర్ డైరీ, ఇరిగేషన్, ఫుడ్ సేఫ్టీ, గ్రంథాలయం శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్ మోహన్ ప్రసాద్, హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కుభీర్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన భైంసా ఏఎస్పీ






కుభీర్ :అమృత్ తెలంగాణ: మండల కేంద్రమైన కుభీర్ పోలీస్ స్టేషన్ ను సోమవారం భైంసా అదనపు ఎస్పీ అవినాష్ కుమార్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఉన్న పలు రికార్డులను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న పాత కేసుల వివరాలను కుభీర్ ఎస్ ఐ కృష్ణ రెడ్డి కి అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న కేసుల ను వెంటనే పరిశీలించి వాటి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. అదే విదంగా మండలంలో ఉన్న అన్ని గ్రామమలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేలా చూడలని అన్నారు. రాత్రి సమయలో బస్తి పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు స్నేహితులు గా ఉండి వారి సమస్యను వెను వెంటనే పరిశీలించి పరిష్కారం అయ్యేలా చూడలని పోలీస్ సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ చూసి ఎస్పీ సంతృపి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎస్ ఐ కృష్ణ రెడ్డి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అదనపు కలెక్టర్ కార్యాలయం ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లోని పెన్ గంగ భవన్ లో అదనపు కలెక్టర్ కార్యాలయం ను ప్రారంభించి, ప్రత్యేక పూజలు చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి పాల్గొన్న రెవెన్యు కార్యాలయ సిబ్బంది.

## 'ముత్యమల్లే' మెరిసిన జాన్వీ జాన్వీ



ఈ కొత్త రూపంతో మతులు చెడగొడుతోంది. చూడటానికి కొంచెం సింపుల్ గా ఉన్నా కానీ, ముత్యాలు బీడ్స్ తో ఈ పొడవాటి లెహంగాను సర్వాంగ సుందరంగా డిజైనర్ మలిచారు. వేకువ ఝామును మంచు పూలు మిలమిల మెరిసాయి. కానీ ఈ దృశ్యంలో జాన్వీ కపూర్ మంచి ముత్యమల్లే మెరుస్తోంది. మెరుపు లాంటి జాన్వీ కుర్రకారు గుండెల్లో భడభాగ్నిని రాజేస్తోంది. ఈ సుందరమైన దృశ్యం కేన్స్ 2025 ఉత్సవాల్లో కనిపించింది. మొట్టమొదటి సారి జాన్వీ కపూర్ కేన్స్ లో ఆరంగేట్రం చేసింది. కేన్స్ లో తాను నటించిన 'హోమ్ బౌండ్' స్క్రీనింగ్ లో ఈ అద్భుతమైన లుక్ తో కనిపించింది. జాన్వీ ఈ కొత్త రూపంతో మతులు చెడగొడుతోంది. చూడటానికి కొంచెం సింపుల్ గా ఉన్నా కానీ, ముత్యాలు బీడ్స్ తో ఈ పొడవాటి లెహంగాను సర్వాంగ సుందరంగా డిజైనర్ మలిచారు. ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ తరుణ్ తహిలియాని దీనిని డిజైన్ చేసారు. ఈ లుక్ లో గ్రేస్ ఉంది. గ్లామర్ ని సాంప్రదాయ బద్ధంగా ఎలివేట్ చేసే నైపుణ్యం కనిపించింది. ధడక్ తో ఆరంగేట్రం చేసిన జాన్వీ సహనటుడు ఇషాన్ ఖట్టర్ కూడా కేన్స్ 2025లో సందడి చేస్తుండడం విశేషం. అతడు విశాల్ జెత్వా కూడా జాన్వీతో పాటు కేన్స్ లో సందడి చేస్తూ కనిపించారు. ఈ ముగ్గురూ కేన్స్ 2025 లో 'హోమ్ బౌండ్' ప్రపంచ ప్రీమియర్ కోసం ఆత్రుతగా కనిపించారు. ఈ ఉత్సవాల్లో జాన్వీ కపూర్ గురూజీ, ప్రముఖ దర్శకనిర్మాత కరణ్ జోహార్ కూడా ఉన్నారు. కరణ్ ధర్మ ప్రొడక్షన్స్ భాగస్వామి అయిన బిలియనీర్ అదర్ పూనవాలా భార్య నటాషా కూడా ఈ ఉత్సవాలలో సందడి చేసారు. జాన్వీతో సోదరి ఖుషీ కపూర్, ఆమె ప్రియుడు శిఖర్ పహారియా కూడా బృందంలో చేరారు. వారి స్నేహితుడు ఓర్హాన్ అవత్రమణి అలియాస్ ఓర్రీ కూడా సందడి చేయడం హాట్ టాపిగ్గా మారింది. నీరజ్ ఘయ్వాన్ దర్శకత్వం వహించిన హోమ్ బౌండ్ ప్రచారానికి మిత్రలు అంతా ఏకమవ్వడం విశేషం.

# తెలుగు దర్శకుడిపై నటి కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు



తాజాగా నటి సయామీ కౌర్ తన కెరీర్ ఆరంభంలో జరిగిన వేధింపుల ఘటనను గుర్తు చేసుకున్నారు. మీటూ ఉద్యమ పర్యవసానంలో చాలా మంది నటీమణులు మేల్ కోస్టార్స్ పై ఆరోపిస్తూ తెరపైకొచ్చారు. కొందరిపై కోర్టుల పరిధిలో విచారణలు జరిగాయి. ఏళ్ల తరబడి గ్యాప్ వచ్చాక ఆరోపించడం వల్ల ప్రయోజనం శూన్యం అని నిరూపణ అయింది. ఈ కేసుల్లో పోలీసులు సాక్ష్యాధారాలను సమర్పించడంలో విఫలమవుతున్నారు. ఇప్పటికీ కొన్నేళ్ల క్రితం జరిగిన ఘటనలను ప్రస్థావిస్తూ నటీమణులు కాస్టింగ్ కౌచ్ ఆరోపణలు చేయడం హాట్ టాపిగ్గా మారుతోంది. తాజాగా నటి సయామీ కౌర్ తన కెరీర్ ఆరంభంలో జరిగిన వేధింపుల ఘటనను గుర్తు చేసుకున్నారు. పాపులర్ బాలీవుడ్ వెబ్ సైట్ తో మాట్లాడుతూ సయామీ సంచలన వ్యాఖ్యలు చేసారు. తనకు 19 -20 ఏళ్ల వయసు ఉన్నప్పుడు అవకాశాల కోసం ప్రయత్నించగా, ఆ సమయంలో ఒక మహిళా ఏజెంట్ తనను రాజీ పడాల్సిందిగా దర్శకుడు కోరినట్టు తెలిపింది. అవకాశం కావాలంటే రాజీ పడాలని ఆమె సూచించింది. ఒక మహిళ ఇంకో మహిళతో ఈ మాట చెప్పడం ఆశ్చర్యపరిచిందని సయామీ ఇంటర్వ్యూలో వెల్లడించింది. మేడమ్ మీరు ఏం చెబుతున్నారో నాకు అర్థం కావడం లేదని అన్నాను. నేను పదే పదే దానిని రిపీట్ చేస్తూనే ఉన్నాను.. ఆపై చివరికి ఆమె ఇలా అంది. చూడండి.. మీరు అర్థం చేసుకోవాలి అని చెప్పింది. కానీ నేను ఆ మార్గంలో వెళ్లలేను. నా జీవితంలో నాకు కొన్ని పరిమితులు ఉన్నాయి. ఒక మహిళ ఇలా అనడం బాధించింది అని కూడా సయామీ ఇంటర్వ్యూలో అన్నారు. అయితే సయామీ ఖేర్ ఆ మహిళా కాస్టింగ్ ఏజెంట్ ఎవరో చెప్పలేదు. తనను కమిట్ మెంట్ అడిగిన దర్శకుడు ఎవరో కూడా వెల్లడించలేదు. ఆమె నన్ను రాజీ పడమని చెప్పిందని మాత్రమే అన్నారు. సయామీ తెలుగు చిత్రం రేయ్ (2015)తో తెలుగులో నటనా రంగ ప్రవేశం చేసింది. మిర్జ్యా (2016)తో హిందీలో అరంగేట్రం చేసింది. మౌళి (2018), చోక్డ్ (2020), వైల్డ్ డాగ్ (2021), ఘూమర్ (2023) చిత్రాలలో నటించింది. ఆమె స్పెషల్ (2020), ఫాదు (2022) అనే వెబ్ సిరీస్‌లలో కూడా నటించింది. బాలీవుడ్ బబుల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో సయామి ఖేర్ లైంగిక వేధింపుల ఆరోపణలు చేసారు. తెలుగు దర్శకుడు కమిట్మెంట్ అడిగాడని గుర్తు చేసుకున్నారు.


## అల్లు అర్జున్ అతిథిగా ఆ సంబరాలు..!



అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా విడుదల తర్వాత కొన్ని వారాల పాటు విదేశాల్లో విశ్రాంతి తీసుకున్నారు. టాలీవుడ్ స్టార్ అల్లు అర్జున్ స్టార్‌డం పుష్ప 2తో ఒక్కసారిగా పెరిగి పోయింది. పాన్ ఇండియా రేంజ్‌లో స్టార్ హీరోల జాబితాలో చోటు దక్కించుకున్న అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో సినిమాను చేస్తున్నాడు. అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న బన్నీ-అట్లీ కాంబో మూవీ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభంకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. అంతర్జాతీయ స్థాయి వీఎఫ్ఎక్స్ కంపెనీ ఈ సినిమా కోసం వర్క్ చేయబోతుంది. అంతే కాకుండా హాలీవుడ్ సినిమాలకు వర్క్ చేసిన సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం వర్క్ చేయబోతున్నట్లు సమాచారం అందుతోంది. మొత్తానికి వీరి కాంబో మూవీ తెలుగు, తమిళ ప్రేక్షకుల్లోనే కాకుండా పాన్ ఇండియా ప్రేక్షకులకు ఆసక్తిని రేకెత్తిస్తోంది. అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా విడుదల తర్వాత కొన్ని వారాల పాటు విదేశాల్లో విశ్రాంతి తీసుకున్నారు. అదే సమయంలో అట్లీ సినిమా కోసం ఫిజికల్‌గా రెడీ అయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోనే ప్రముఖ ట్రైనర్ సమక్షంలో రెడీ అవుతున్న అల్లు అర్జున్ జులై నెలలో చిన్న బ్రేక్ తీసుకోబోతున్నట్లు సమాచారం అందుతోంది. యూఎస్‌లోని తెలుగు వారి కోసం ప్రత్యేక ఈవెంట్‌లో పాల్గొనేందుకు గాను అల్లు అర్జున్ వెళ్లనున్నారని సమాచారం అందుతోంది. జులైలో జరగబోతున్న 8వ అమెరికా తెలుగు సంబరాల్లో అల్లు అర్జున్ పాల్గొనేందుకు ఓకే చెప్పారు. ఇప్పటికే అల్లు అర్జున్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో నిర్వాహకులు అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు.




# ఇస్మార్ట్ నిధి చీరలో అందాల విందు



సవ్యసాచి మరియు మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్ గా టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. మొదటి రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఈ అమ్మడి కెరీర్ ముందుకు సాగడం కష్టమే అని అంతా భావించారు. కానీ అనూహ్యంగా ఈ అమ్మడికి ఇస్మార్ట్ సక్సెస్ దక్కడంతో కెరీర్ లో దూసుకు పోతుంది.రామ్ హీరోగా పూరి జగన్నాధ్ దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమా లో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించి మెప్పించిన విషయం తెల్సిందే. ఆ సినిమా సూపర్ హిట్ అయిన వెంటనే పవన్ కళ్యాణ్ కు జోడీగా క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమా లో నటించే అవకాశం దక్కించుకుంది.సినిమాల్లో ఏ స్థాయిలోఅందాలను ఈ అమ్మడు ఆరబోస్తూ ఉంటుందో సోషల్ మీడియాలో అంతకు మించి అన్నట్లుగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉంటుంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి కలర్ ఇంకా బాడీ లాంగ్వేజ్ ఉన్న నిధి అగర్వాల్ ఏ ఫొటోలు షేర్ చేసినా కూడా జనాలు వావ్ అనాల్సిందే.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com